ప్రభుత్వ పాఠశాలల్లో చేరండి..

పామర్రు, ఆంధ్రప్రభ : కే.గంగవరం మండలం దంగేరు, శివల క్లస్టర్ పరిధిలో గల పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ఇంటింటా ప్రచారం చేసారు. దంగేరు, శివల హెచ్‌ఎంలు పున్నం శ్రీనివాస్, పి.కృపాలాల్, ఎంఈఓ చోడిశెట్టి ఆంజనేయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌లు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేస్తూ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, వసతుల గురించి వారి తల్లిదండ్రులకు వివరించారు.

పేకేరులో తాగునీటి ఎద్దడి..

పామర్రు, ఆంధ్రప్రభ : కే.గంగవరం మండలం పేకేరు శివారు నల్లచెరువుపుంతలో తాగునీటి ఎద్దడి అధికమైంది. ఓపక్క వేసవి తీవ్రత, మరోపక్క తాగునీటి ఎద్దడి తమకు అసౌకర్యంగా ఉందన్నారు. తాగునీటి కొరత తొలగించాలని ఆర్‌డబ్ల్యూఎస్, ఎండీఓ, పంచాయతీ సిబ్బందికి విజ్ఞప్తి చేసారు.

మోడరన్ ర్యాంకర్లకు సీఎం చంద్రబాబు అభినందన

రామచంద్రపురం, ఆంధ్రప్రభ : రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అకాడమిక్ ర్యాంకర్లను శనివారం అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా మోడరన్ విద్యాసంస్థల చైర్మన్ జివి.రావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన పివివిఎస్ఎస్ఎస్. సంజన, ఎస్.దిలీప్‌శ్రీవీరవెంకట్, ఎన్.ప్రశంసలను సీఎం చంద్రబాబు అభినందించడం తమ సంస్థకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్దుతున్న మోడరన్ విద్యాసంస్థల ప్రస్థానాన్ని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించినట్లు రావు తెలిపారు. ఈసందర్భంగా ఎన్‌టీఆర్ ట్రస్ట్‌తో మోడరన్ విద్యాసంస్థలకు గల సుదీర్ఘ అనుబంధాన్ని, అలాగే 2011లో రావుకు అందజేసిన స్వరవేద పురస్కార క్షణాలను సీఎం చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. రాబోయే విద్యాసంవత్సరంలో కూడా మోడరన్ విద్యాసంస్థలు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సీఎం ఆకాంక్ష వ్యక్తంచేసినట్లు రావు తెలిపారు. కార్యక్రమంలో ఏబీసీ మోడరన్ అకాడమిక్ డైరెక్టర్ ఏ.రమాదేవీ పాల్గొన్నారు.

కైలాస రథం ప్రారంభం

ముమ్మిడివరం, ఆంధ్రప్రభ : సమాజ సేవా కార్యక్రమంలో రోటరీ క్లబ్ ముందు ఉంటుందని,రోటరీ క్లబ్ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని కైలాస రథాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ముమ్మిడివరం రోటరీ క్లబ్ రూ 9 లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన కైలాస రథా న్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంత్యక్రియల సమయంలో ప్రజలకు ఆర్థిక భారం తగ్గించే విధంగా నామమాత్రపు రుసుముతో సేవలను అందించేందుకు రోటరీ క్లబ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. రోటరీ సేవలను ఆయన కొనియాడారు.ముమ్మిడివరం ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవసరమైన సమయంలో ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు డా.జంధ్యాల శివకుమార్, చెల్లి అశోక్, నడిమింటి సూర్యప్రభాకరం, తటవర్తి నాగరాజారావు, అంబికా కిరణ్, వి.చిన్నారావు లతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

బడి పిలుస్తోంది..రా !

ప్రభుత్వ బడుల్లో చేర్పాలి అంటూ ప్రచారం

ముమ్మిడివరం, ఆంధ్రప్రభ : పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను,రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను నిర్వహించారు.ముమ్మిడివరం అగ్రహారం,నేరేళ్ల పాలెం, చింతల మెరక,గ్రామాల్లో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు.ముమ్మిడివరం స్కూల్ కాంప్లెక్స్ లో పనిచేసిన విశ్రాంతి ఉపాధ్యాయులు కే.ఉమామహేశ్వర రావు, కే.సత్యనారాయణ, ముమ్మిడివరం జడ్పీ బాలుర,బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ ప్రాథమిక పాఠశాలల,ముమ్మిడివరం అగ్రహారం, చింతల మెరక పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు.కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. సత్యనారాయణ,యు. వెంకటేశ్వరరావు, జే.భ్రమరాంబ, ఎం.సుబ్రహ్మణ్యం,పి. మంగాదేవి, ఆర్.స్వర్ణ,యు.దశరథరామయ్య, ఆర్. సీతామహాలక్ష్మి,సి ఆర్ పి, కే. శ్రీనివాస్ పి.శ్రీనుబాబు చంద్రశేఖర్, కనకదుర్గ, ఈ నాగరాజు లతో పాటు పాల్గొన్నారు. అలాగే ముమ్మిడివరం మండలం కోమానపల్లి ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యా యులు విత్తనాల శ్రీనివాసరావు, ఎస్ రాంబాబు,ఎస్ శ్రీనివాసరావు,ఎస్.ఎన్ మునేశ్వరరావు సాధనాల శ్రీనివాసరావు,డి వీఎస్ వి ప్రసాద్,భవాని శంకర్,జై శ్రీధర్,రెడ్డి శ్రీనివాస్ ,పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KEDARI BLESSY** D/o **KEDARI RAJARAJESHWARI** Resident of 70-18-10, Bondagunta Ramanayya-peta, Kakinada District , Pin - 533005. I have changing my name from **KEDARI BRESI** (Old Name) to **KEDARI BLESSY** (New Name) Hence forth I am being called **KEDARI BLESSY** for all Purposes.

ప్రకటన

కీ॥శే॥ **గుబ్బల సూర్యనారాయణ** (లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, గుడిమూల గ్రామానికి చెందిన గుబ్బల గంగావతి, భర్త:- సూర్యనారాయణ (లేటు) వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా భర్త గారైన గుబ్బల సూర్య నారాయణ తండ్రి: బలరామూర్తి గారు ది. 4- 6- 1994 వ తేదీన మా ఇంటివద్ద సహజ మరణం పొందారు. వీరి మరణం గుడిమూల గ్రామ పంచాయతీ కార్యాలయం లో నమోదు కాలేదు. దీనిపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల 15 రోజుల లోపు తెలియజేయగలరు.

(రెవిన్యూ డివిజనల్ అధికారి వారి ఆదేశాల మేరకు)

గుబ్బల గంగావతి

భర్త:-గుబ్బల సూర్య నారాయణ(లేటు)

డోర్ నెంబర్: 1- 8, గుడిమూల గ్రామం,

సఖినేటిపల్లి మండలం,

టెండర్ కం కౌలు బహిరంగ వేలం ప్రకటన

డా॥ బి.ఆర్.ఎ.కోనసీమ జిల్లా, కె. గంగవరం మండలం, సత్యవాడ గ్రామములో గల

శ్రీ సోమేశ్వరస్వామివారి దేవస్థానం

డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కె.గంగవరం మండలం, సత్యవాడ గ్రామములో వేంచేసియున్న శ్రీ సోమేశ్వరస్వామివారి దేవస్థానం సంపూర్ణ హక్కుభుక్తములో గల సత్యవాడ గ్రామం 150లో య. 1.07 సెంట్లు భూమి ఒక ప్లాటుగా 2026-2027 సం॥రం నుండి 2028-2029 సం॥రం వరకు అనగా 3 సంవత్సరములు కౌలు హక్కునకు 09-06-2026, మంగళవారం ఉదయం గం11.00లకు శ్రీ స్వామివారి దేవస్థాన ఆవరణము నందు దేవాదాయశాఖ అధికారులు వారి సమక్షమున బహిరంగ వేలము నిర్వహించబడును..

వ.నె	దేవస్థానం పేరు & గ్రామము	భూమి ఉన్న గ్రామం	సర్వేనెం.	విస్తీర్ణం	ధరావత్తు	బహిరంగ వేలం జరుగు ప్రదేశం
1.	శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం	సత్యవాడ	150	1.07	5000	శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం
		మొత్తం	య.1.07 సెంట్లు			

పాట ముఖ్యషరతులు :

1. ఈ వేలము హిందూదేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల సమక్షమున దేవాలయము కార్యానిర్వహణాధికారి వారిచే జరుపబడును. (2). దేవస్థానముతో ఎట్టి లావాదేవీలు ఉన్నవారుగాని, బాకీలు ఉన్నవారుగాని, వేలంపాటలో పాల్గొనరాదు. (3). పాటదారులు పాటకు ముందు వారి యొక్క ఆధార్ కార్డు జెరాక్సు కాపీ సమర్పించి పాటలో పాల్గొనవలెను. (4). పాటలో పాల్గొను పాటదారు రూ.3,00,000/-లకు తనకు గల స్థితిగతులు తెలుపు సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించి పాటలో పాల్గొనవలెను. (5). ప్రతి పాటదారుడు పాటకు ముందు రూ.5,000/- (అయిదువేల రూపాయలు) ప్రధమ ధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాట ఆఖరున హెచ్చుపాటదారుని ధరావత్తు మినహా మిగిలినవారి ధరావత్తులు వాపసు చేయబడును. (6). హెచ్చుపాటదారుడు పాట అయిన వెంటనే ఒక (1) సంవత్సరం శిస్తు సొమ్ము ధరావత్తుగా చెల్లించవలెను. (7). భూమి బహిరంగవేలములో పాడుకొనుటకు హిందూమతమునకు చెందినవారై ఉండవలెను. (8). మిగిలిన పాట షరతులు, ఇతర వివరములు దేవస్థానం కార్యనిర్వహణాధికారివారిని ఆఫీసు పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

సత్యవాడ

ది.25-05-2026

కార్యనిర్వహణాధికారి

9491190932

పురపాలక సంఘం కార్యాలయము, పిఠాపురం

ఆర్.ఒ.సి.నెం.139/2026 -ఇ1

తేది.30-05-2026

ఇ-ప్రొక్యుర్ మెంటు షార్ట్ టెండరు నోటిసు

పిఠాపురం పురపాలక సంఘ సాదారణ నిధుల పిఠాపురం పురపాలక సంఘం పనులకు నెం.2 రూ.6.00 లక్షలతో ఇ-ప్రొక్యుర్ మెంటు ద్వారా ఈ క్రింది తెలిపిన సైట్ లలో టెండర్లు కోరబడుచున్నవి.

మిగిలిన వివరములు https://tender.apeprocurement.gov.in నందు మరియు ఇతర వివరముల కొరకు సెల్ నెం: 9849906523 ద్వారా తెలుసుకోన వచ్చును.

బిడ్డు డాక్యుమెంటు డౌన్ లోడ్ ప్రారంభ తేది : 30-05-2025 సమయం సాయంత్రం గం. 6.00

బిడ్డు డాక్యుమెంటు డౌన్ లోడ్ ఆఖరి తేది : 03-06-2026 సమయం సాయంత్రం గం. 4.30

కమీషనరు

పిఠాపురం పురపాలక సంఘం

CHANGE OF NAME

I, Dokiburra Queeny Gideon, D/o Daniel Lodestone, aged 34 years, residing at D.No. 62-1-48, J Rama rao peta, Kakinada, A.P-533002, do hereby solemnly affirm and declare that I am the natural guardian of my minor son, presently known as **GANDHAM RYAN JOHN WINSTON**. I have decided to change his name from **GANDHAM RYAN JOHN WINSTON** to **DOKIBURRA RYAN JOHN WINSTON**. Henceforth, he shall be known and called by the name **DOKIBURRA RYAN JOHN WINSTON** for all purposes. If any objection arises in respect of the above change of name in the future, I shall be responsible for and indemnify the concerned authorities against any loss, cost, or consequences arising therefrom.The above facts are true and correct to the best of my knowledge and belief, as per the affidavit dated 07.02.2026.

Sd/ Dokiburra Queeny Gideon

ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్

ఇంతకుముందు పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్(PARAS)

నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం: డి.నెం.1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-I, మజీద్‌బండ రోడ్డు, కొండాపూర్, హైదరాబాద్-84, CIN:U67120TG2007PLCO53327, , టెలి:040-41413333, ఫ్యాక్స్: 040-41413301, ఇ-మెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

మెస్సర్స్ సినర్జీ బయో రిఫైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క హామీగల ఆస్తి యొక్క అమ్మకం కొరకు సీలు వేసిన టెండర్లు కం వేలం ఆహ్వానిస్తూ ప్రకటన

స్థిరాస్తి/ల యొక్క అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన (రూల్ 8 (6) నకు నిబంధన చూడగలరు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తి విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ (లు) కు తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి/లు మెస్సర్స్ ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్ (ఇంతకుముందు పృథ్వీ ఎస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS) గా పిలవబడేది) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినందునే, మెస్సర్స్ సినర్జీ బయో రిఫైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్, దీని డైరెక్టర్లచే ప్రాతినిథ్యం వహించబడినది, శ్రీ నాగభైరవ శ్రీకాంత్ & శ్రీ నాగభైరవ ప్రభాకర్ మరియు దీని గ్యారంటార్లు & తనఖాదారుల నుండి హామీగల రుణదాత అనగా మెస్సర్స్ ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్ కు బాకీ ఉన్న రూ.29,58,17,596/- (ఇరవై తొమ్మిది కోట్ల యాభై ఎనిమిది లక్షల పదిహేడు వేల ఐదు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) 30.04.2026 నాటికి సహా అపై తదుపరి వడ్డీ మరియు ఖర్చులు రాబట్టుట కొరకు దిగువ పేర్కొనబడిన ప్రదేశం వద్ద మరియు తేదీ, సమయమున "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏదేని ఉంటే అలాగే" పద్ధతిన విక్రయించబడును.

షెడ్యూల్ ఆస్తి

రిజర్వు ధర	బయానా సొమ్ము ధరావతు (ఇఎండి)
రూ.1,66,50,000/- (ఒక కోటి అరవై ఆరు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	రూ.16,65,000/- (పదహారు లక్షల అరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

మెస్సర్స్ సినర్జీ బయో రిఫైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్, నకు చెంది, ఆర్.ఎస్.నెం.120, జగ్గంగారిపేట, సామర్లకోట మండలం, ఆంధ్రప్రదేశ్ వద్దగల విస్తీర్ణం ఎకరాలు 1.50 సెంట్లు మరియు ఎకరాలు 0.24 సెంట్లు (మొత్తం విస్తీర్ణం ఎకరాలు 1.74 సెంట్లు) లో ఉన్న భూమి మరియు భవనాలు పూర్తిగా.

ఎకరాలు 1.50 సెంట్ల కొరకు	ఎకరాలు 0.24 సెంట్ల కొరకు సరిహద్దులు:
సరిహద్దులు: తూర్పు: శ్రీ మాసిన సత్యనారాయణ యొక్క భూమి, పడమర: శ్రీ కొప్పిశెట్టి సుబ్బన్న మరియు ఇతరులచే విక్రయించిన భూమి, ఉత్తరం: పుంత, దక్షిణం: మెస్సర్స్ సినర్జీ బయో రిఫైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్ నకు చెందిన భూమి, ఎకరాలు 0.24 సెంట్లు.	తూర్పు: శ్రీ మాసిన సత్యనారాయణ యొక్క భూమి, పడమర: శ్రీ కొప్పిశెట్టి సుబ్బన్న & ఇతరులచే అమ్మబడిన భూమి, ఉత్తరం: మెస్సర్స్ సినర్జీ బయో రిఫైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్ నకు చెందిన భూమి, దక్షిణం: చెరువు గర్భంకు చెందిన భూమి.

ఎన్‌కంబరెన్స్ / లిటిగేషన్ల యొక్క జాబితా

క్ర.సం.	న్యాయస్థానం	కేస్ నెం.	స్థాయి
1	డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం	SA 168/2022	పెండింగ్
2	హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్	CRP 228/2023	పెండింగ్

అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు, దయచేసి మెస్సర్స్ ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా www.paras.org.in/tenders లో ఇవ్వబడిన లింక్ చూడండి. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ http://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ వేలం అమ్మకం" చేపట్టుటద్వారా షెడ్యూల్ ఆస్తి విక్రయించబడును. ఇ-వేలం తేదీ, బిడ్ ఫారం సమర్పించుటకు చివరి తేదీ, రిజర్వు ధర, బయానా సొమ్ము ధరావతు, బిడ్ పెంపుదల మొత్తం మరియు ఇ-వేలం సమయం యొక్క వివరాలు దిగువ పేర్కొనబడినవి.

ఇ-వేలం తేదీ: 13.07.2026		
బిడ్ సమర్పించుటకు చివరి తేదీ: 10.07.2026న (సా.5.00 గం.ల వరకు)		
	వేలం సమయం	బిడ్ పెంపుదల
ఐటం నెం. 1	ఉ.11.00 నుండి ఉ.11.30 వరకు	రూ.1,00,000/-

*ఇ-వేలం సమయం-ప్రతిసారి 5 నిమిషాల ఆటో పొడిగింపు క్లాజ్‌తో అనగా ఇ-వేలం ముగింపు సమయం వేలం ముగింపు ముందు ఒకవేళ బిడ్ చేయబడిన ప్రతి 5 నిమిషాలు పొడిగింపు ఉంటుంది. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauction.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు యావన్మందిని ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ యొక్క చిరునామా వివరాలు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి: 1) శ్రీ ధరణి క్రిష, సంప్రదించవలసిన నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి:(1) dharani.p@c1india.com & (2) andhra@c1india.com. ఆసక్తి కలిగి పాల్గొనదలచినవారు/బిడ్డర్లు ఇ-వేలం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauction.com & www.paras.org.in ద్వారా వెళ్ళవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నారు మరియు వారి బిడ్ ఫారాలు సమర్పించుట కొరకు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుట కొరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, హెల్ప్, ప్రక్రియ, ఇ-వేలంకు సంబంధించి ఆన్‌లైన్ శిక్షణ మొదలగు వాటి కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను కూడా సంప్రదించవచ్చును. హామీ గల రుణదాత యొక్క దిగువ పేర్కొన్న ఖాతాలో స్వీకరించుటకు ఇ-వేలం యొక్క జమచేయుటకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఇఎండి మొత్తాన్ని ఆసక్తిగల పాల్గొనువారు జమచేయాలి.

ఖాతా నెం.	100631100000229
హామీగల రుణదాత	మెస్సర్స్ ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాఖ	మిడ్ కార్పొరేట్ శాఖ - పంజాగుట్ట, హైదరాబాద్
ఐఎఫ్ఎస్‌సి కోడ్	UBIN0577901

ఆసక్తిగల బిడ్డర్లు అవసరమైన వివరాలు అనగా **ఇఎండి చెల్లింపు యొక్క రుజువు, పాన్ కార్డు, ఆధార్, చిరునామా మరియు ఐడి రుజువులతో** ఆన్‌లైన్‌లో బిడ్‌ఫారాలను పై వేలం పట్టికలో పేర్కొన్న చివరి తేదీ వరకు సమర్పించవలసినదిగా కోరడమైనది.

ఆసక్తిగల బిడ్డర్లు దిగువ చిరునామా వద్ద **10.07.2026న సా.5.00 గం.ల**లోపు చేరు విధంగా దిగువ సంతకందారుకు రిజిస్టర్డ్ పోస్ట్ / స్పీడ్ పోస్ట్ / కొరియర్ ద్వారా పై డాక్యుమెంట్ల యొక్క స్వయం ధృవీకృత కాపీలతోపాటు తగు విధంగా నింపిన బిడ్ ఫారాల యొక్క హార్డ్ కాపీని పంపవలెను. శ్రీ ఎం.ఎస్.హుస్సేన్, అధీకృత అధికారి, మెస్సర్స్ ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్, డోర్ నెం. 1-55, 4వ అంతస్తు, "రాజ ప్రాసాదము", మజీద్‌బండ రోడ్డు, కొండాపూర్, హైదరాబాద్ - 500084. పోస్టల్ జాప్యములు అంగీకరించబడవు.

ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు ముందు ఆస్తి/లు లను దర్శించవలసిందిగా మరియు ఆస్తి/లు యొక్క వివరాలకు సంబంధించి తమంత తాము పూర్తిగా సంతృప్తి చెందవలసిందిగా కూడా సలహా ఇవ్వబడుచున్నది.

ఆస్తి యొక్క తనిఖీ తేదీ & సమయం: **26.06.2026 న ఉ.11.00 గం.లు మరియు మ.1.00 గం.** మధ్య మాత్రమే.

ఆసక్తిగల పాల్గొనదలచిన వారు సవివర విచారణలు, నిబంధనలు మరియు షరతులు, సందేహాలు, మార్గదర్శకాలు, షెడ్యూల్ ఆస్తుల తనిఖీ, టైటిల్ డీడ్స్ యొక్క కాపీలు పొందుట మరియు ఇటీవలి తాకట్టు రుణభారాల సర్టిఫికేట్లకు సంబంధించి విచారించుకొనుట కొరకు **శ్రీ మహ్మద్ యాసీర్,** సీనియర్ మేనేజర్, (లీగల్ & రిజల్యూషన్స్ కాంటాక్ట్ మొబైల్ నెం. +91-7032806200) - ఆఫీస్ ల్యాండ్ లైన్ నెం.040-41413341, ఇ-మెయిల్ ఐడి: yaseer@paras.org.in) లో సంప్రదించవలసినదిగా కోరడమైనది. మరియు ఇ-వేలం అమ్మకం క్రింద ఆస్తి టైటిల్ సంబంధించి తమంతట తాము సంతృప్తి చెందవలెను.

ఏ కారణం చేతనైనా పైన పేర్కొన్న వేలం షెడ్యూల్ విఫలమైన మెస్సర్స్ ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్ వారు SARFAESI చట్టం 2002 యొక్క నిబంధనల క్రింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఈ నోటీసు ద్వారా వేలం క్రింద హామీగల ఆస్తులు విక్రయించుటకు హక్కు కలిగి ఉన్నారు. పైన పేర్కొన్న తేదీన అమ్మకం నిర్వహించుటకు సంబంధించి మరియు ఇతర వివరాలు **మెస్సర్స్ సినర్జీ బయో రిఫైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క రుణగ్రహీత / తనఖాదారులు / గ్యారంటార్లకు కూడా ఇది నోటీసుగా ఉండగలదు.

తేది: 29-05-2026 సం/- అధీకృత అధికారి

ప్రదేశం: హైదరాబాద్